


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -98 ఆదివారం 22 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


# ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి..



## విశాఖ యోగా డేలో ప్రధాని మోదీ







2లో.

- ప్రపంచం సంఘర్షణలతో ఉన్నప్పుడు యోగా శాంతి మార్గం
- అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని ఆకాంక్ష
- ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందితో కలిసి ప్రధాని యోగాసనాలు

# ఎంఎల్ఎ కౌశిక్‌రెడ్డి అరెస్టు,బెయిల్



హైదరాబాద్:**జూన్21(జర్నలిస్ట్ వార్త):**

క్వారీ యజమానిని బెదిరింపుల కేసులో అరెస్ట్ చేసిన కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ ఎంఎల్ఎ పాడి కౌశి క్ రెడ్డికి బెయిల్ మంజూరైంది. కౌశిక్‌రెడ్డి అరెస్టు, రిమాండ్, బెయిల్‌కు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే%ౌ%శుక్రవారం అర్ధరాత్రి హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కౌశిక్ రెడ్డిని పోలీసులు క్వారీ యజమానిని బెదిరించిన కేసులో అరెస్ట్ చేశా రు. హనుమకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్లో గత నెలలో స్టేషన్ ఘనపుర్ మాజీ ఎంపిపి కట్ట మనోజ్ రెడ్డి, అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎంఎల్ఎపై బెదిరింపులు, మోసం తదితర సెక్షన్‌ల కేసులు నమోదయ్యాయి. కమలాపూర్ ప్రాంతంలోని తన క్వారీ నడవనీయకుండా అ డ్డుకొని, తనను బెదిరించి కౌశిక్‌రెడ్డి రూ.50 లక్షలు అడిగాడని, అతని బెదిరింపులకు భయపడి రూ.25 లక్షలు ఇచ్చినా మరో రూ.25 లక్షలు అడగడంతో తాను కేసు పెట్టినట్లు మనోజ్ రెడ్డి, అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# విద్యుత్తు ఉద్యోగులకు డీఏ పెంపు!

## 1.94% పెంచిన సర్కారు.. 71 వేల మందికి లబ్ధి.. విద్యుత్తు సంస్థలపై నెలకు రూ.11 కోట్ల భారం

**హైదరాబాద్, జూన్21(జర్నలిస్ట్ వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. విద్యుత్తు సంస్థల్లోని ఉద్యోగులు, కార్మికులు, పింఛనుదారులకు కరవు భత్యం (డీఏ) పెంచింది. 1.944 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం డీఏ 14.074 శాతం ఉండగా.. తాజా పెంపుతో 16.018 శాతానికి చేరింది. పెరిగిన డీఏ 2025 జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది. జనవరి నుంచి మే దాకా ఐదు నెలల బకాయిలను ఐదు సమాన వాయిదాల్లో చెల్లించనున్నారు. జూన్ నుంచి వేతన రూపంలో డీఏ చేతికి అందనుంది. పెరిగిన డీఏతో 71,417 మందికి లబ్ధి చేకూరనుంది. డీఏ పెంపుతో విద్యుత్తు సంస్థలపై ప్రతి నెలా రూ.11.19 కోట్ల భారం



పడనుంది. శనివారం ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క డీఏ పెంపు దస్త్రంపై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్తు రంగంలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మనిషి బతకడానికి గాలి ఎంత అవసరమో పోటీ ప్రపంచంలో ప్రతి పనికీ విద్యుత్తు కూడా అంతే అవసరమని చెప్పారు. 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ రాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చిందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం, ఉద్యోగులు శ్రమించి విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేశామని చెప్పారు. రాబోయే రోజుల్లో విద్యుత్తు డిమాండ్ పెరగనుందని, 2029-30 నాటికి రాష్ట్రంలో 26,299మెగావాట్ల డిమాండ్ ఏర్పడనుందని, 2034-35 నాటికి 33,773 మెగావాట్లకు చేరనుందని పేర్కొన్నారు. నూతన హరిత ఇంధన విధానం-2025 తీసుకొచ్చి, 2029-30 నాటికి 20 వేల మెగావాట్ల హరిత ఇంధనం ఉత్పత్తే లక్ష్యంగా ముందుకెళు ్తన్నట్లు తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని భట్టి సూచించారు

# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన

## అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్,**జూన్21(జర్నలిస్ట్ వార్త):**

భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమమార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో,**మిగతాది 2లో...**



# ఈ నెల 27న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం



ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో నీటి విడుదల ప్రధాన అజెండా

ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు నీటి కేటాయింపులపై నిర్ణయం

2లో

# ఎన్నికల సిసి ఫుటేజీ ఇవ్వడం కుదరదు

రాహుల్ డిమాండ్‌ను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం




2లో

# 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత

- వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి
- లేకుంటే 22వేల మందితో ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం
- జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక



2లో

# ప్రపంచ శాంతికి యోగా దిక్సూచి..

విశాఖ **జూన్21(జర్నలిస్ట్ వార్త):**
విశాఖలోని ఆర్కే బీచ్‌లో మూడు లక్షల మందికిపైగా ప్రజలతో కలిసి ప్రధాని మోదీ కామన్ యోగా ప్రొటోకాల్ (సీవైపీ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందం, శాంతిని పెంపొందించడంలో యోగా ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. ఘర్షణల నుంచి సహకారానికి, ఉద్రిక్తతల నుంచి పరిష్కారానికి ప్రపంచాన్ని నడిపించడం ద్వారా యోగా శాంతిని చేకూర్చగలదని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. "దురదృష్టవశాత్తు, నేడు ప్రపంచం మొత్తం ఉద్రిక్తత, అశాంతితో సతమతమవుతోంది. అనేక ప్రాంతాల్లో అస్థిరత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో యోగా మనకు శాంతి మార్గాన్ని చూపుతుంది. మానవాళి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం చేసుకోవడానికి, తిరిగి సంపూర్ణంగా మారడానికి అవసరమైన విరామ బటన్ యోగా" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
యోగా కేవలం వ్యక్తిగత సాధన మాత్రమే కాకుండా, ప్రపంచ భాగస్వామ్యానికి మాధ్యమంగా మారాలని, ప్రతి దేశం, సమాజం యోగాను తమ జీవన విధానంలో, ప్రభుత్వ విధానంలో భాగంగా చేసుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, యోగా కేవలం వ్యాయామం కాదని, అదొక జీవన విధానమని అన్నారు. "యోగా అంటే సరళంగా చెప్పాలంటే కలపడం. ఇది ప్రపంచాన్ని కలిపింది" అని ఆయన తెలిపారు.



### సాగర తీరంలో అపూర్వ ఘట్టం.. 'యోగాంధ్ర' గిన్నిస్ రికార్డు కైవసం

ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది ప్రజలు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం. ఈ భారీ జనసమీకరణతో గతంలో సూరత్‌లో 1,47,952 మందితో నెలకొల్పిన యోగా రికార్డును విశాఖ అధిగమించింది.
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్ఠలు అంతర్జాతీయ వేదికపై మరోసారి ఇనుమడించాయి. విశాఖ సాగర తీరం ఈ చారిత్రక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది.



### ప్రపంచ యోగా దినోత్సవం... భారతావనికి దక్కిన గౌరవం
### ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

ప్రపంచ యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవమని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. రుగ్వేదం యోగా విశిష్టతను, గొప్పదనాన్ని చెబితే ... దానిని గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు విశ్వవ్యాప్తం చేశారన్నారు. యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, విశ్వ నరుడు శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు యోగా దినోత్సవాన్ని "యోగా.. ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" అనే థీమ్ ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం విశాఖపట్నం సాగర తీరంలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "యోగా భారతీయ జీవన విధానంలో ఒక ముఖ్య భాగం. భారతీయ సనాతన ధర్మం యావత్ మానవాళికి అందించిన వరం. ఇది శరీరం.. మనసు మధ్య సంపూర్ణ సమతుల్యతను సాధించడంలో సహాయపడుతుంది. ఈ యోగా క్రియకు ఆది యోగి పరమ శివుడు ఆద్యుడు అయితే... ఆ మహా యోగాన్ని ఆది శేషుడి అంశగా పతంజలి మహర్షి యోగ శాస్త్రం రూపంలో మనందరికీ అందించారు.
౨ శ్రీ నరేంద్ర మోదీ గారే నిలువెత్తు నిదర్శనం
యోగా మన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. సనాతన ధర్మం తాలూకు విశిష్టతను యోగా ద్వారా ఖండాంతరాలకు చేర్చిన ఘనత శ్రీ నరేంద్ర మోదీ గారిదే. యోగా సాధకులు ఎంతటి దృఢ చిత్తాన్ని కలిగి ఉంటారో... ఒత్తిడి జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడతారో అన్నదానికి శ్రీ మోదీ గారే నిలువెత్తు ఉదాహరణ. యోగా డే విషయమై శ్రీ మోదీ గారి ప్రతిపాదనకు 177 దేశాలు ఆమోదం తెలిపాయి. ఆయన చొరవతోనే ప్రతి ఏడాది జూన్ 21న ప్రపంచ దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. శ్రీ మోదీ గారి పిలుపు మేరకు మన విశాఖ 11వ యోగా దినోత్సవ సంబరాలకు వేదిక అయ్యింది. శ్రీ మోదీ గారి సమక్షంలో, గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ చంద్రబాబు నాయుడు గారి కృషితో ప్రపంచ రికార్డుకు వేదికగా నిలిచింద"న్నారు.

### యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం: సీఎం చంద్రబాబు

యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఒత్తిడి తగ్గి రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో శనివారం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ గవర్నర్, కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "యోగాను భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చిన దార్శనిక ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ఆయన ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభించి, యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా మార్చారు," అని కొనియాడారు. నేడు 175కు పైగా దేశాల్లో, 12 లక్షల ప్రదేశాల్లో 10 కోట్లకు పైగా ప్రజలు యోగా దినోత్సవంలో పాల్గొంటున్నారని తెలిపారు. జాతీయత, ప్రాంతం, మతం, భాషలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను స్వీకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.
యోగా వల్ల శరీరం, మనసు, ఆత్మల కలయిక జరుగుతుందని, ఇది శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, రోగనిరోధక శక్తి పెంపు, ఆత్మవిశ్వాసం, స్వీయ ఆవిష్కరణ, మానసిక ప్రశాంతత, అంతర్గత శాంతి, సంపూర్ణ శ్రేయస్సుకు



దోహదపడుతుందని వివరించారు. దీని ఫలితంగా హింస తగ్గి శాంతి నెలకొంటుందని అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధ (ఏఐ)తో సహా సాంకేతిక పరిజ్ఞానం యోగాను మరింత అందుబాటులోకి తెచ్చిందని చంద్రబాబు తెలిపారు.ప్రధాని మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో నెల రోజుల పాటు యోగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించామని, ఇందులో భాగంగా 1.44 లక్షల మంది యోగా శిక్షకులకు శిక్షణ ఇచ్చి, 1.4 లక్షల ప్రదేశాలలో 2.17 కోట్ల మందికి పైగా భాగస్వాములను నమోదు చేశామని సీఎం వివరించారు. ఒక్క విశాఖపట్నంలోనే నగరం నుంచి భోగాపురం వరకు 28 కిలోమీటర్ల మేర 3 లక్షల మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, మొత్తం 1.7 కోట్ల సర్టిఫికెట్లు జారీ చేశామని వెల్లడించారు. నిన్న 22,122 మంది గిరిజన విద్యార్థులు ఏకకాలంలో సూర్యనమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సాధించడం గర్వకారణమని, వారికి అభినందనలు తెలిపారు.

### ప్రజల భాగస్వామ్యంతోనే యోగా డే విజయం

రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా విశాఖపట్నంతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో యోగా దినోత్సవం జరిగిన తీరుపై ఈ సమావేశంలో చర్చించారు.
యోగా దినోత్సవం ఇంతటి ఘన విజయం సాధించడం పట్ల సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సహకారం, వారి క్రియాశీల భాగస్వామ్యం, అన్ని ప్రభుత్వ విభాగాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఇలాంటి ఒక మంచి కార్యక్రమంలో ఇది గొప్ప ముందడుగు అని ఆయన వ్యాఖ్యానించారు.
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడంలోనూ, పలు ప్రపంచ రికార్డులు సాధించడంలోనూ కీలక పాత్ర పోషించిన మంత్రులు, శాసనసభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించి కార్యక్రమాలను విజయవంతం చేసిన తీరును ఆయన ప్రశంసించారు.
యోగా దినోత్సవం రోజున అర్ధరాత్రి 2 గంటల నుంచే ప్రజలు కార్యక్రమ స్థలాలకు తరలిరావడం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా విశాఖపట్నంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో 3 లక్షల మందికి పైగా ప్రజలు ఉత్సాహంగా యోగా సాధనలో పాల్గొనడంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో పాల్గొన్న వారి సంఖ్యను కచ్చితంగా లెక్కించేందుకు ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందని మంత్రులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో హాజరు లెక్కింపు పక్కాగా జరిగిందని వారు తెలిపారు.

### మంత్రి లోకేశ్‌కు ప్రత్యేక ప్రధాని అభినందనలు



విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా ముగియడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ చూపిన చొరవ, కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.
యోగా దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను గత నెల రోజులుగా మంత్రి లోకేశ్ వ్యక్తిగతంగా పర్యవేక్షించారని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఆయన నిరంతర పర్యవేక్షణ వల్లే కార్యక్రమాలు ఇంతటి ఘన విజయం సాధించాయని ప్రశంసించారు. యోగాను కేవలం వ్యాయామంగా మాత్రమే కాకుండా, ఒక సామాజిక వేడుకగా ఎలా నిర్వహించవచ్చో లోకేశ్ చేసి చూపించారని కొనియాడారు.
అంతేకాకుండా, 'యోగాంధ్ర' పేరిట చేపట్టిన కార్యక్రమాల ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో లోకేశ్ సఫలీకృతులయ్యారని ప్రధాని మోదీ ప్రశంసించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు సామాజిక ఐక్యతను కూడా సాధించవచ్చని ఈ కార్యక్రమాల ద్వారా నిరూపితమైందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఈ నెల 27న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

న్యూఢిల్లీ,**జూన్ 21 ( రిపబ్లిక్ న్యూస్ )** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి ఒక కీలక పరిణామం చోటు చేసుకోనుంది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఈ నెల 27వ తేదీన ప్రత్యేకంగా సమావేశం కానుంది. త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సమావేశంలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఖరీఫ్ సీజన్ అవసరాల నిమిత్తం నీటి విడుదలపై చర్చించి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుత సంవత్సరంలో ఇరు రాష్ట్రాల వాటాలు, ప్రాజెక్టులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి అవసరాలు పోను సాగునీటికి ఎంత కేటాయించాలనే అంశాలపై అధికారులు కూలంకషంగా చర్చించనున్నారు. ఈ మేరకు కేఆర్ఎంబీ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చింది. రెండు రాష్ట్రాల అధికారులు తమ తమ రాష్ట్రాల అవసరాలు, డిమాండ్లను ఈ సమావేశంలో బోర్డు ముందు ఉంచనున్నారు.

## భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన

మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## లైన్ మెన్ కాళ్ళను తొలగించిన డాక్టర్
### -కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడి భార్య వినతి





**పర్వతగిరి/జూన్21(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని సోమవారం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మతు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురయిన అసవత్ బాలు రెండు కాళ్ళను శనివారం యశోద ఆసుపత్రి సోమాజిగూడ లో తొలగించినట్లు భార్య లలిత తెలిపారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ తన భర్త చావు బ్రతుకుల్లో ఉన్నారని. ఈ పరిస్థితికి చౌటపెల్లి ఏ ఎల్ ఎం వద్దే నిశాంత్ వర్మ కారణం అని, ఎల్ సీ తీసుకోకుండానే నా భర్తను ట్రాన్సపార్మార్ మీదకు ఎక్కించాడని తెలిపారు. ప్రస్తుతం ఆస్పత్రిలో వైద్యులు తన భర్త రెండు కాళ్లు తొలగించడంతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నామని, తమకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఎన్నికల సిసి ఫుటేజీ ఇవ్వడం కుదరదు
### రాహుల్ డిమాండ్‌ను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,**జూన్21(జర్నలిస్ట్ వార్త):**
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని బహిర్గతం చేయాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. అటువంటి చర్య చట్టవిరుద్ధమని, ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని స్పష్టం చేసింది.
గత ఏడాది మహారాష్ట్రలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, పోలింగ్ సమయంలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు గుప్పించాయి. ఈ క్రమంలోనే, పోలింగ్‌కు సంబంధించిన 45 రోజుల సీసీటీవీ ఫుటేజీని బయటపెట్టాలని డిమాండ్ చేశాయి. "2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికలతో పాటు, మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు చెందిన ఓటరు జాబితాలను విడుదల చేయాలి. అలాగే, మహారాష్ట్ర ఎన్నికల సీసీటీవీ




ఫుటేజీని కూడా ఈసీ బహిర్గతం చేయాలి" అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల నేపథ్యంలో ఎన్నికల సంఘం తన వైఖరిని స్పష్టం చేసింది. "సీసీటీవీ ఫుటేజీ ద్వారా ఒక సమూహాన్ని లేదా ఓటర్‌ను తేలికగా గుర్తించే అవకాశం ఉంటుంది. దీనిని బహిర్గతం చేస్తే, ఓటు వేసినవారు, వేయనివారు కూడా సామాజిక వ్యతిరేక శక్తుల నుంచి ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉంది. ఓటర్లను బెదిరించేందుకూ ఆస్కారం ఉంటుంది. కాబట్టి, ఈ ఫుటేజీని బయటపెట్టడం నిబంధనలకు విరుద్ధం. అలా చేయడం వల్ల చట్టపరమైన సమస్యలు కూడా తలెత్తవచ్చు. ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే ఉద్దేశించినవి. ఎన్నికల వివాదాలకు సంబంధించి ఏదైనా న్యాయస్థానం కోరితే, అప్పుడు మాత్రమే ఆ వివరాలను కోర్టుకు అందజేస్తాం" అని ఎన్నికల సంఘం వివరించింది.
ఇదిలా ఉండగా, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీటీవీ, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ డేటాను 45 రోజుల తర్వాత తొలగించవచ్చని ఈసీ ఇటీవల తెలిపింది. ఎన్నికలపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు గానీ, కోర్టు కేసులు గానీ నమోదు కాకపోతే, ఆ ఫుటేజీలను తొలగించాలని ఆదేశించింది. ఎన్నికల సరళి వీడియోలు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఆయా రాష్ట్రాల ఎన్నికల అధికారులకు సూచనలు జారీ చేసింది.

## 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత

సంగారెడ్డి,**జూన్21(జర్నలిస్ట్ వార్త):**రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్ పై వంటావార్పు చేసి బంద్ చేస్తామని ప్రకటించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన రైతుల మహా ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కలిపించారన్నారు.రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేస్తున్నా ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ.10 వేలు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఫించన్ నెలకు రూ.2 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలలో రైతులకు వ్యవసాయం కోసం 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిందన్నారు. కరెంట్ కోతలు లేకుండ సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోతలు ప్రారంభమైన్నాయని ఆరోపించారు. అనుముల రేవంత్‌రెడ్డి కాదు కోతల రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పటాన్‌చెరు ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు పంటలు సాగు చేసేందుకు అప్పులు చేసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుల కుటుంబాలు అప్పుల పాలు కావడం జరిగిందన్నారు. రైతు భరోసాను ఎన్నిక భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అందరికి ఇస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో రైతులకు రైతు భరోసా డబ్బులు వేయలేదని, మండలంలో ఒక్క గ్రామంలో ఉన్న రైతులకు వేశారన్నారు . ఓట్ల కోసం రైతు బంధు పథకంలో డబ్బులు వేస్తామని ప్రకటన చేశారని ఆరోపించారు. ఒక రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైత భరోసా డబ్బులు రూ. 12 వేలు బాకి ఉందని, ముందుగా రైతులకు బాకీ ఉన్న రూ.12 వేలు వేయాలని డిమాండ్ చేశారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
ఆదివారం 22 జూన్ 2025

# జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం కంటే 735మంది తక్కువ



**సత్తుపల్లి/జూన్21(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లాలో గత విద్యా సంవత్సరం ముగిసే నాటికి ప్రభుత్వ పాఠశాలలో 66,289 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సారి 65,554 మంది విద్యార్థులు ఉన్నారు. అంటే గత సంవత్సరం కంటే 735మంది తక్కువ గా ఉన్నారు.విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నామని విద్యాశాఖ సీఎంఓ రాజశేఖర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకు నిర్వహించిన బడిబాట ద్వారా ఆశించిన ఫలితాలు రాలేదని తెలుస్తుంది. అయితే కొంతమంది విద్యావేత్తల , ప్రజల భావన ఎలా ఉంది అంటే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల పిల్లలు నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే మిగతా వారిలో నమ్మకం పెరిగి తమ పిల్లల ను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తారని, అలా కాకుండా వారి పిల్లలు ప్రైవేట్ స్కూలు కి పంపి మా పిల్లల ను సర్కార్ బడి లో చేర్పించాలంటే మాకు ఎలా నమ్మకం ఉంటుందని బహిరంగంగా తమ అభిప్రాయాన్ని తెలియ జేస్తున్నారు. ముందు మార్పు సర్కార్ ఉపాధ్యాయులలో రావాలని, లేకపోతే ఎన్ని బడిబాట, ఇంకా ఎన్ని కార్యక్రమాలు చేసిన ఉపయేగం లేదని ప్రజల భావన. లేకపోతే ముందు ముందు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు జరిగే అవకాశం లేదని ప్రజలు అంటున్నారు.

# త్రివేణి స్కూల్ లో ఘనంగా యోగ దినోత్సవం






**సత్తుపల్లి/జూన్21(జర్నలిస్ట్ వార్త):**సత్తుపల్లి లోని స్థానిక గుడిపాడు రోడ్ లో త్రివేణి పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఉదయాన్నే యోగ నిర్వహణకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ యోగ నిపుణురాలు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థిని, విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ యోగ ప్రాముఖ్యతను వివరిస్తూ శారీరక మానసిక ప్రశాంతతకు యోగ ఎంతో దోహదం చేస్తుందని ప్రతి ఒక్కరి జీవితంలో యోగ ఒక భాగం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సరిత, క్యాంపస్ ఇంచార్జ్ వంశీ, హై స్కూల్ ఇంచార్జ్ పవన్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పద్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా డే శుభాకాంక్షలు పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి ఆర్ ఓ మురళీకృష్ణ విద్యార్థులకు తెలియజేశారు.

# డయేరియా నివారణకు కృషి చేయాలి

## - వైద్యాధికారి డాక్టర్ సరోజ



**చెన్నారావుపేట/జూన్21(జర్నలిస్ట్ వార్త):**దవర్షాకాలం ఆరంభంలో వచ్చే డయేరియా నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. స్టాప్ డయేరియా అవగాహన ర్యాలీలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 16 నుండి జులై 31 వరకు వర్షాకాలం ఆరంభంలో చిన్న పిల్లలు పెద్దలు డయేరియా బారిన పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాచి వాడపోసిన త్రాగు నీరు త్రాగాలని, వేడి ఆహార తీసుకోవాలని, వాంతులు వీరేచనాలు అయితే వెంటనే ప్రభుత్వ దావఖానలో సంప్రదించాలని అన్నారు. వ్యాధి బారిన పడిన వారికి తరచుగా ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలని, జింక్ ఇవ్వడం వలన వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకధికారి బాలకృష్ణ, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# వర్షమా నీవెక్కడ....

## ముఖం చాటేసిన వాన, -ఆందోళన లో అన్నదాత...



**సత్తుపల్లి/జూన్21(జర్నలిస్ట్ వార్త):**వర్షాలు ముఖం చాటేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సంవత్సరం లో ముందుగా వర్షాలు కురవడంతో అన్నదాతలు సంతోషం గా వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు, ఈ సంవత్సరం సమృద్ధిగా వానలు కురుస్తాయి అని భావించారు. ముందస్తుగా పనులు మొదలు పెట్టడం జరిగింది. జిల్లాలో 2.50లక్షల ఎకరాల్లో రైతులు పత్తి సాగుచేస్తుండగా ప్రస్తుతం 1.20 లక్షల ఎకరాలలో విత్తనాలు నాటినట్లు తెలుస్తుంది. విత్తనాలు నాటినప్పటి నుండి వర్షాలు లేకపోవడం తో మొలకెత్తడం లేదు. భూమి లో తేమ శాతం లేక ఎండిపోతున్నాయి. మరికొద్ది రోజులు ఇదే పరిస్థితి ఉంటే సాగుకు కష్టాలు ఏర్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా మొదట్లో ఊరించిన వర్షాలు ఇప్పుడు లేకపోవడం, పొడి వాతావరణం ఉండటం తో రైతన్నలు ఈ సంవత్సరం వ్యవసాయ పరిస్థితి ఎలా ఉంటుందో అని తెలిపారు. అయిన ఆశ తో ఆకాశము వైపు చూసి వాన కురుస్తుందా అని ఎదురు చూస్తున్నారు.

# యోగ కి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన మన ప్రధాన మోడి

## నంబూరి రామలింగేశ్వర రావు




**సత్తుపల్లి/జూన్21(జర్నలిస్ట్ వార్త):** యోగ కి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన మన ప్రధాన మోడి అని నంబూరి రామలింగేశ్వర రావు అన్నారు. శనివారంసత్తుపల్లి పట్టణ పరిధిలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో యోగా అంతర్భాగమని, మరుగున పడుతున్న మన యోగ విద్యకు నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఈరోజు ఐక్యరాజ్యసమితి కూడా యోగాను గుర్తించి ప్రపంచవ్యాప్తంగా యోగ దినోత్సవం నిర్వహించే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేశారు. ముఖ్యంగా విద్యార్థులు యోగాసనాలను వేయడం వలన వారి యొక్క జ్ఞాపకశక్తి రెట్టింపు అవుతుంది, వారిలో ఏక సంగ్రహక శక్తి ఏర్పడుతుంది. తద్వారా విద్యార్థులు మంచి మార్పులు మార్కులు సాధించేందుకు యోగా ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. అనేక రకాల శారీరక రుగ్మతలకు ఎటువంటి వైద్యం అవసరం లేకుండా కేవలం యోగాసనాల ద్వారానే నయం చేసుకునే అవకాశం ఉందన్నారు. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు, మానసిక వికాసానికి యోగ తోడ్పడుతుందని అన్నారు. ప్రతి పాఠశాలలో వారానికి ఒక్కరోజు యోగా తరగతులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మురళీకృష్ణ మాట్లాడుతూ తమ పాఠశాలలో సంస్కృతి సాంప్రదాయాలకు ప్రాముఖ్యత ఇస్తామని, నేటి నుండి పిల్లల వ్యక్తిత్వ వికాసం, శారీరక శక్తిని పెంచే యోగాను ప్రతివారం తమ పాఠశాలలో విద్యార్థులకు బోధించే విధంగా చూస్తామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కారణంగా యోగాకు ప్రపంచ గుర్తింపు లభించడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్ డైరెక్టర్లు, అధ్యాపక సిబ్బంది, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్, రూరల్ మండలం అధ్యక్షులు శాలి శివకృష్ణ, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిత్రా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు



ఆచంట నాగస్వామి, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మందార శివ, పట్టణ కార్యదర్శి కార్తీక్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు శేషగిరిరావు, మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, చీకటి వసంతరావు,వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, ఉబ్బల కృష్ణ,బట్టా సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

## విభిన్న రకాల యోగాసనాలతో ఆకట్టుకున్న విద్యార్థులు





**చెన్నారావుపేట/జూన్21(జర్నలిస్ట్ వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉప్పరపల్లి వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివిధ రకాల యోగాసనాలు, శారీరక వ్యాయామాలు చేయించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి భారతదేశం యోగాకు ప్రసిద్ధి చెందిందని, నేటి ఒత్తిళ్లు ఒడిదుడుకుల జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాభ్యాసం చేయాలన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలకు చెందిన ప్రజలు యోగాభ్యాసం చేస్తున్నారన్నారు.జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజని, ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఈ రోజుకు ఆయా ప్రత్యేకతలు కూడా ఉన్నందున ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సూచించిన మీదట 2015 జూన్ 21వ తేదీ నుంచి ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి యొక్క అన్ని సభ్య దేశాలు నిర్వహిస్తున్నాయని జయ తెలిపారు.విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట పాటు ప్రతి ఒక్కరు శారీరక వ్యాయామం చేయాలన్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి తరగతికి ఒక పీరియడ్ చొప్పున శారీరక వ్యాయామాలు, క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. శశిధర్, కె.సంతోష్ కుమార్ ,పిన్నింటి బాలాజీ రావు, ఎల్.మొగిలి, జి సుందర్, వర్దెల్లి సతీష్ కుమార్, క్రాఫ్ట్ టీచర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక శారీరక దృఢత్వం.

## జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ దినోత్సవం








**వర్ధన్నపేట/జూన్21(జర్నలిస్ట్ వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 21 జూన్ శనివారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో పాటు ఎన్సిసి క్యాడెట్లు కలిపి సుమారు రెండు వందల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల ఎన్సిసి ఆఫీసర్ ఎన్ మనుజేందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు జి కుమార స్వామి ఆధ్వర్యంలో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్, బ్యాలా బెట్రీస్ లు మాట్లాడుతూ మనసుకు,శరీరానికి స్వస్థత చేకూర్చేదే యోగ అని, ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, కుమారస్వామి, దేవయ్య, లలిత్ కుమార్, కళ్యాణి, సునీత, రోహిణి, మంజు సుప్రియ, జిని, ప్రియదర్శిని, డి రాజకుమారి, ఎండి రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, జి సురేష్, సుధా, గాయల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడి అభివృద్ధికి కృషి చేస్తా

రాయపర్తి/జూన్ 21(జర్నలిస్ట్ వార్త):ముత్యాలమ్మ గుడి అభివృద్ధికి కృషి చేస్తానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి అభివృద్ధి పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి,



ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కత్ర రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్,బందెల బాలరాజ్, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,దేవస్థానం మాజీ డైరెక్టర్ చిన్నల యాకయ్య,ఐత కుమార్, ఎండీ అక్బర్,కసరబోయిన రాజు, కసరబోయిన కుమారస్వామి ఎనగందుల యాదగిరి, పిరని వెంకన్న, చిన్నల యాదగిరి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, బండారి అశోక్, డిష్ అశోక్, మైస వెంకటేశం,ఎండీ యూసుఫ్, ఐత రవి, చందు లక్ష్మన్, కంతుల జంపి, ఉబ్బని కిషోర్, పిరని రాజు, పిరని రవీందర్,పిల్లి భాస్కర్, గారె కుమార్, గారె ఎల్లయ్య, గారె విష్ణు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ బెటాలియన్ లో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**- శారీరక, మానసిక సమస్యలకు యోగ పరిష్కారం-బెటాలియన్ దళాధిపతి పెదబాబు**

**సత్తుపల్లి/జూన్21(జర్నలిస్ట్ వార్త):** ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మానసిక ,శారీరక ప్రశాంతత కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని గంగారం పోలీస్ బెటాలియన్ దళాధిపతి పెదబాబు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని శనివారం బెటాలియన్ ఆవరణలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యోగ ఆసనాలు , సూర్య నమస్కారాలు పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది, విశ్వశాంతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బెటాలియన్ దళాధిపతి పెదబాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ శరీరము, మనసు, ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచే జీవన విధానం యోగ అని ఆయన వివరించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ లో యోగా, ధ్యాన శిక్షకులుగా పనిచేస్తున్న పనిచేస్తున్న వెంకట్, వెంకటరెడ్డి మాట్లాడుతూ



ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. చదువులో మెరుగైన ఫలితాలు వస్తాయి. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు. యోగ అంటే కష్టమైన ఆసనాలు కాదు. దానికి వయసుతో సంబంధం లేదు .మనసు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు.అనంతరం యోగ శిక్షకులను కమాండ్



పెదబాబు, అదనపు కమాండెంట్, సహాయ కమాండెంట్ రంగారెడ్డి ఇతర అధికారులు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో బెటాలియన్ పోలీస్ అధికారులు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వంతమైన జీవనం కోసం యోగ చేయాలి

**- ఎస్ఐ ముత్యం రాజేందర్**





**రాయపర్తి/జూన్21(జర్నలిస్ట్ వార్త):**ఆరోగ్య వంతమైనా జీవనం కోసం ప్రతి ఒక్కరు యోగ చేయాలనీ ఎస్ఐ ముత్యం రాజేందర్ అన్నారు.ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల లో సన్నూరు ఆయుష్ డాక్టర్ గజవెల్లి ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన యోగ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనువును,మనసును ఏకం చేసేది యోగ సాధనం అన్నారు.యోగతో సంపూర్ణ ఆరోగ్యం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సరిత,వైస్ ప్రిన్సిపాల్ లీలా,ఫార్మశిస్ట్ శ్రీలక్ష్మీ,యోగ ట్రైనర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**పర్వతగిరి/జూన్21(జర్నలిస్ట్ వార్త):**
మండల0లోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు భూమికి సంబంధించి రైతు విశిష్ట సంఖ్యను ఏర్పాటు చేసుకోవడానికి ఫామ్ రిజిస్ట్రీలో తమ పేరు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం సంబంధించిన ఏ స్కీం కైనా వర్తించాలి అంటే ఈ నెంబరు ఉండడం చాలా అవసరం కావున రైతులు తమ పంట పట్టా పాస్బుక్, ఆధార్ నెంబరు మరియు ఆధార్కు లింకు అయిన మొబైల్ నెంబరు తీసుకుని రావలెను మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు కలిసి ఎన్రోల్మెంట్ చేయించుకోగలరని అన్నారు. దీని కోసము ఆ మొబైల్ నెంబరు ఉన్న సెల్ ఫోన్ తప్పకుండా తీసుకురావాలి ఎందుకంటే నమోదు చేసే ప్రక్రియలో భాగంగా మీకు ఓటీపీలు వస్తాయి ఆ ఓటీపీలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఇచ్చినప్పుడే మీ ప్రక్రియ పూర్తవుతుంది కావున రాబోయే శుక్రవారం లోపే ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలియజేసారు.

# ఘనంగా ఇంటర్నేషనల్ యోగ డే



**పర్వతగిరి/జూన్21(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని విశ్వజెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఇంటర్నేషనల్ యోగ డే ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి హరికుమార్ మాట్లాడుతూ యోగ మన దేశం ద్వారా ప్రారంభమై నేడు అంతర్జాతీయంగా అన్ని దేశాలు యోగా కార్యక్రమాలు నేడు చేయడం జరుగుతుందని, యోగ శారీరక మానసిక ఉల్లాసానికి తోడ్పడుతుందని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ యోగాసనాలను చేయడం జరిగింది.

# గ్రీన్ రిసార్ట్ లో ఘనంగా యోగ వేడుకలు



**నర్సంపేట/జూన్21(జర్నలిస్ట్ వార్త):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను గ్రీన్ రిసార్ట్, శ్రీ పరివార్ ఆధ్యాత్మిక సేవ సంస్థ,ఇంపాక్ట్ ఐ సి ఐ చత్రపతి నర్సంపేట, డివిజన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో స్థానిక గ్రీన్ రిసార్ట్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ అనేది ఫొటోల కోసం కాదు ఆరోగ్యం లో భాగంగా చూడాలని అన్నారు. ప్రపంచ దేశాలు యోగాను గుర్తిస్తుంటే మనం మాత్రం యోగా దినోత్సవంగానే గుర్తిస్తున్నారు అని ప్రజల లో మార్పు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ రిసార్ట్స్ యాజమాన్యం డా. విద్యాసాగర్ రెడ్డి, కె రాజేంద్ర ప్రసాద్ రెడ్డి,కొత్త రవీందర్ రెడ్డి,అమ్మ రాజు,శ్రీ పరివార్ ఆధ్యాత్మిక సేవ సంస్థ యోగ టీచర్స్ సదానందం బాపూజీ, నరేంద్ర చారి, ఇంపాక్ట్ ఐ సి ఐ చత్రపతి నర్సంపేట సభ్యులు వేణుగోపాల్,మహేష్ చంద్రగిరి, యాకంబరం, యోగ సాధకులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన జీవ పత్రాలను అందించిన కర్నాటి పార్వతమ్మ

**నర్సంపేట/జూన్21(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం గుంటూరు పల్లె ప్రజా పాలన ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్లను ముగ్గు పోసి జీవపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షాన పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ల్లోవరంగల్ డిస్టిక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ బూస్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి హనుమంతరావు బండారుపల్లి దేశింగరావు. గుంటూరు పల్లె కార్యదర్శి అజయ్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వేజెండ్ల శరత్ కోసూరిశ్రీను తిరుపతమ్మ చుండు అనంతమ్మ పెండ్యాల సీతమ్మబొట్ల నరసింహారావు మందలపు వెంకటేశ్వర్లు చుండు ఈశ్వరరావు కోసూరి వెంకటరమణ సౌరపు నరసయ్య తదితరులు పాల్గొన్నారు



# అసెంబ్లీ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలి



**సత్తుపల్లి/జూన్21(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సృజన సాహితీ సమాఖ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జయశంకర్14వ వర్ధంతి కార్యక్రమాన్ని సత్తుపల్లి లోని సృజన కార్యాలయంలో శనివారం నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి విద్యార్థులతో కలసి సృజన నిర్వహకులు పుష్పాలతో నివాళి ఘటించారు.ఈ సందర్భంగా సృజన ప్రధాన,ప్రచార కార్యదర్శులు రామకృష్ణ, మధుసూదన రాజు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో జయశంకర్ సార్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.తెలంగాణ భావజాల వ్యాప్తికి కృషిచేసి ప్రజల హృదయాలలో తెలంగాణ జాతిపితగా సుస్థిర స్థానాన్ని పొందారని అన్నారు.కార్యక్రమంలో సృజన నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, పల్లం పిచ్చయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతత కొరకు యోగ



**పర్వతగిరి/జూన్21(జర్నలిస్ట్ వార్త):** ఇంటర్నేషనల్ యోగా డే సందర్భాన్ని శనివారం పురస్కరించుకొని మండల ప్రజా పరిషద్ కార్యాలయములో కార్యాలయ సిబ్బంది, ఈ జి ఎస్ సిబ్బంది, ఐ కే పి సిబ్బంది, ఎంపీడీఓ శంకర్ నాయక్, మండల పంచాయతీ అధికారులు యోగాసనాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ నిత్య జీవితంలో అందరు ప్రతి రోజు యోగ, ధ్యానం అలవాటు చేసుకోవాలి దీని వలన మానసిక ఒత్తిడి నుండి తట్టుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

**- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి/జూన్21(జర్నలిస్ట్ వార్త):**
బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని చక్రు తండ గ్రామంలోని ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాధవత్ బిచ్చా,బాధవత్ పులిసింగ్,గుగులోత్ యాకన్న,గుగులోత్ జీన్నయ్య, గుగులోత్ హరిచంద్రు,గుగులోత్ శాంతమ్మ,మండల కేంద్రానికి చెందిన ఐత రాకేష్ తల్లి ఐత కొమురమ్మ,ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఫీల్డ్ అసిస్టెంట్ ఐత ఉమా అనారోగ్యంతో బాధపడుతుండగా బాధిత కుటుంబాలను



పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి



సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బందేల బాలరాజు,బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి,ఐత రాంచందర్,గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, జీవన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పదేళ్ళల్లో చేయనిది.... కాంగ్రెస్ పదినెలల్లో చేసి చూపింది

**- అన్ని వర్గాల సంక్షేమానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట**

**-పినపాక నియోజకవర్గ పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**భద్రాచలం/జూన్21(జర్నలిస్ట్ వార్త):**
గుండాల / ఆళ్లపల్లి : ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లల్లో చేయనివి ఇందిరమ్మ ప్రభుత్వం పదినెలల్లో చేసి చూపిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. శనివారంపినపాక నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఎ పీఓ రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లతో కలిసి గుండాల మండలం జగ్గతండాలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మామకన్నులో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. విప్పలగుంపులో పీఆర్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆళ్లపల్లి మండల కేంద్రంలో కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా ఆయాన మాట్లాడుతూ పేద ప్రజల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడి సొంతింటి కల సాకారం చేసేందుకు మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. దీనిలో భాగంగా పినపాక గిరిజన నియోజకవర్గం కావడంతో 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా ప్రతి సోమవారం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో పదేళ్లల్లో రూ. 17 వేల కోట్లు రుణమాఫీ చేయగా, ప్రస్తుత ప్రభుత్వం 10 నెలల్లోనే రూ. 21 వేల కోట్ల రూపాయలను రైతులకు మాఫీ చేసి చూపిందన్నారు. రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు నిధులను జమ చేస్తూ వస్తున్నట్లు తెలిపారు. మరో రెండు మూడు రోజుల్లో అర్హుల అందరి ఖాతాల్లో నిధులు జమ అవుతాయని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, రూ. 500 కే గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేదల సంక్షేమానికి పెద్దపీట ఇందిరమ్మ ప్రభుత్వం వేస్తుందని అన్నారు. 40 శాతం మెస్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబడే అభ్యర్థులను దీవించాలని స్థానిక ప్రజలను కోరారు.

# మిస్టు కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి/జూన్ 21(జర్నలిస్ట్ వార్త):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో,మదర్ తెరిసా ఫార్మసీ కళాశాలలో మిస్టు ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో శనివారం సత్తుపల్లిలోని శ్రీ రామకృష్ణ యోగ సమితి నుండి విశిష్ట అతిథిగా విచ్చేసిన యోగా గురువు శ్రీ చల్లగుండ్ల అప్పారావు అధ్యక్షతన విద్యార్థులకు, అధ్యాపకులకు యోగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరీసా విద్యాసంస్థలలో వివిధ విభాగాలలో విద్యనభ్యసిస్తున్న సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు శ్రీ చల్లగుండ్ల అప్పారావు ప్రసంగిస్తూ యోగా సాధన ద్వారా శారీరక,మానసిక శక్తిని పెంపొందించుకోవచ్చు అన్నారు. యోగా సాధన చేసే వారిలో ఊపిరితిత్తుల సామర్థ్యం పెరిగి ప్రాణ శక్తి



శరీరంలో అన్ని కణాలకు విస్తరించి తద్వారా శరీరం చైతన్యవంతమవుతుందన్నారు. ఎముకల దృఢత్వం పెరిగి కీళ్ల నొప్పుల బారిన పడకుండా శరీరాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక అలసట దరిచేరదు. యోగా సాధన కేవలం వ్యక్తిగత ప్రయోజనం మాత్రమే కాకుండా మన భారతీయ సనాతన ధర్మాలు అయినా త్యాగం సేవా గుణంను కూడా పెంపొందించుకోవచ్చు అన్నారు. ఉపాధ్యాయులకు,



విద్యార్థులకు యోగాసనాలను నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ. యోగా గురువు శ్రీ చల్లగుండ్ల అప్పారావు. ఐ.క్యు.యే.సి. కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి.రామచంద్ర రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా. శ్రీనివాస్ రెడ్డి, ఫార్మసీ కళాశాల వైస్ ప్రిన్సిపల్. డాక్టర్ కుమార్ రాజా జయవరపు, ఫార్మసీ కళాశాల ఐ. క్యు. ఎ. సి. కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి ప్రవీణ్ కుమార్, ఎన్. ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ కె. రామకృష్ణారెడ్డి , వివిధ విభాగాలు అధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళి అర్పించిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ శ్రేణులు



**నర్సంపేట/జూన్21జర్నలిస్ట్ వార్త:** ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళి అర్పించిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ శ్రేణులు శనివారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి మన ప్రాంతానికి జరుగుతున్న అన్యా యాన్ని వెలుగెత్తి చాటి, ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి చుక్కాణిగా ఉంటూ తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మేధావి.

మలిదశ ఉద్యమానికి , తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత కేసిఆర్ తో కలిసి ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్ర నలుమూలల గ్రామ గ్రామాన ఉద్యమ ఆకాంక్షను తెలిపేలా చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు రాయకుల సారంగం, పెండ్యాల యాదగిరి, అప్పాల సుదర్శన్,మాజీ కౌన్సిలర్లు నాగిశెట్టి ప్రసాద్, దేఓజు సదానందం, వాసం సాంబయ్య, మహబూబ్ బాషా, గందె చంద్రమౌళి, పెండెం వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు నాగిరెడ్డి రవి, సాలన్న, పార్టీ నాయకులు మంద ప్రసాద్, దొమ్మటి సంతోష్, బగ్గి రాజు దేవోజు హేమంత్, నల్ల రవీందర్, కాలే రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు

# తల్లాడ మండల ప్రభుత్వ హోమియో వైద్యశాల డాక్టర్. నీలిమ ఆధ్వర్యంలో 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం

**తల్లాడ/జూన్21(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల ప్రభుత్వ హోమియో వైద్యశాల డాక్టర్. నీలిమ ఆధ్వర్యంలో శనివారం 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెల 27 /5/25 నుంచి యోగాకు సంబంధించిన ప్రజలలో విద్యార్థినీ విద్యార్థులలో వయోవృద్ధులకు యువతకు ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి గర్భిణీ స్త్రీలకు యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీదేవి ద్వారా తల్లాడ మండలం రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కల్పిస్తూ హోమియో వైద్య క్యాంపులు నిర్వహిస్తూ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవ కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు. తాసిల్దార్



వంకాయల సురేష్ కుమార్ ,ఎంపీడీవో సురేష ,ఎంఈఓ దామోదర్, డాక్టర్ త్న మనోహర్ భాస్కర్ మరియు సిబ్బంది పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉంగరాల వెంకటేశ్వరావు , మరియు ఉపాధ్యాయులు. గ్రామ పంచాయితీ అధికారి కృష్ణారావు, సిబ్బంది ఎస్సీ హాస్టల్ వార్డెన్ సుజాత



పోలీస్ అధికారులు ప్రభుత్వ హోమియో వైద్యశాల డాక్టర్ నీలిమ , యోగా ఇన్స్టక్టర్ శ్రీదేవి ,సిబ్బంది గౌతమి రాంప్రసాద్ , పి టి ఎస్ జాన్ బి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు డాక్టర్ నీలిమ , అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

## -వర్ధన్నపేట ఏసీపి నర్సయ్య



**వర్ధన్నపేట/జూన్21(జర్నలిస్ట్ వార్త):** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య అన్నారు.జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవన్ని పురస్కరించుకొని జరుపుతున్న అవగాహన సదస్సులో భాగంగా శనివారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు , యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ విని యోగం సమాజంలో అతి పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెడు స్నేహాల వలన మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిశితంగా పరిశీలిస్తుండాలని కోరారు. మాదక ద్రవ్యాల అమ్మ కాలు, వినియోగం వంటివి గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ వినియోగంపై యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. అలాగే యువతలో మార్పు తీసుకురావడం ద్వారానే డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడం సాధ్యమవుతుందన్నారు.అనంతరం సీఐ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గంజాయి హెరైన్, నార్కోటిక్స్ యొక్క దుష్పరిణామాలను తెలియచేసారు ఈ కార్యక్రమంలో ఎస్సై చందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్, ఎన్సిసి ఆఫీసర్ ఎన్ మనుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, కుమార స్వామి, దేవయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న బ్యాంకులపైన చర్యలు తీసుకోవాలి

## - ఎం హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్

**ధర్మసాగర్/జూన్21(జర్నలిస్ట్ వార్త):** రైతులకు రైతు రుణాలు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేస్తున్న బ్యాంకులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎంహెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ అన్నారు. శనివారం జర్నలిస్ట్ వార్తతో మాట్లాడుతూ.ప్రభుత్వం ఒక పక్క రైతులకు అండగా ఉండాలని రైతుబంధు వేస్తుంటే మరో పక్క బ్యాంకు వాళ్లు మహిళా సంఘంలో లోన్ ఉంది అని, పర్సనల్ లోన్ ఉందని పాత బాకాయిలు ఉన్నాయని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పెట్టుబడి లేక రైతులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని రైతులు ఆనందంగా ఉంటే, బ్యాంకులు



మాత్రం రైతు బంధును ఊడ్చే పనిలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు అలాంటి బ్యాంక్ ల పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వ డిమాండ్ చేస్తున్నామని అన్నారు రైతును రాజు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం లక్షలాది రూపాయలు రైతుల అకౌంట్లో వేస్తుంటే అట్టి డబ్బులను పాత బకాయిల పేరుతో రైతులను ఇబ్బందులు గురి చేయడం సరైనది కాదని వెంటనే రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనియెడ ఎంహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో బ్యాంకుల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# ఎన్.టి ఆర్.ఆశయాలను సాధిద్దాం

## -బక్కని నరసింహులు

### రాయనపేటలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



**బోనకల్/ జూన్21(జర్నలిస్ట్ వార్త):** తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగువారి గుండెల్లో నందమూరి తారక రామారావు చిరస్థాయిగా నిలుస్తారని తెలుగుదేశం అధికార ప్రతినిధి నన్నూరు నర్సిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని రాయనపేట గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని టిటిడి మెంబర్, తెలుగుదేశం జాతీయ ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రవేశం కల్పించడంతోపాటు ఎన్నో సంస్కరణలతో పరిపాలన కొనసాగించి తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల కీర్తింప చేసిన మహానుభావుడని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని, ఊరూరా ఎన్టీఆర్ విగ్రహాలను ప్రతిష్టించాలని,అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు పద్మశ్రీ అవార్డును ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంల్లో నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరా/జూన్21(జర్నలిస్ట్ వార్త):** నేటి తరానికి ఆదర్శప్రాయుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. శనివారం వైరా మండలం ఖానాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్కిని నర్సింహులు , టీటీడీ కమిటి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి , తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథ ఆధ్వర్యంలో వైరా నియోజవర్గం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విగ్రహంని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరించడం నాకెంతో సంతోషంగా ఉందన్నారు. నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన పార్టీలోని గత 25 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేశానని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం పదాన్ని ప్రజల్లోకి



తీసుకెళ్లడానికి పేదవాడికి పట్టి అన్నం పెట్టిన పార్టీ తెలుగుదేశం తెలుగుదేశం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేస్తున్నారు అన్న శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఎన్టీఆర్ విగ్రహాల ఆవిష్కరించుకోవటం నూట సార్వభౌముడు పాత్రలో రాముడిగా కృష్ణుడిగా పాత్రలను పోషించిన నందమూరి తారక రామారావు భారతరత్న ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ కోరారు. ఈ కార్యక్రమంలో, కనకాల



సాంబశివరావు ,కేతినేని హరీష్ కూరపాటి వెంకటేశ్వర్లు, సీతయ్య కరుణాకర్, అప్పారావు, కట్రం స్వామి దొర, నారపాటి శ్రీనివాసరావు, రామారావు , సరస్వతి, ముప్పిడి శ్యామ్ సుధాకర్, వెంకటేశ్వర్లు, నార పోగు ప్రసాద్ బాబు, చలపతిరావు, రామారావు పెద్దలు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు అదేవిధంగా రాష్ట్ర, జిల్లా మండల గ్రామం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## -మెజిస్ట్రేట్ బి. వెంకట చంద్ర ప్రసన్న ప్రేరణ



**వరంగల్/జూన్21(జర్నలిస్ట్ వార్త)** :విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మెజిస్ట్రేట్ బి. వెంకట చంద్ర ప్రసన్న ప్రేరణ అన్నారు. శనివారం పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీమతి పి. అపర్ణ గారి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. భారత



రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(ఏ) ప్రకారం ఉచిత న్యాయ సలహాల ప్రాధాన్యతను వివరించారు. పోక్సో చట్టం గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. చీఫ్ లీగల్ అడ్వైజర్ సురేష్ , పర్వతగిరి సీఐ బి. రాజగోపాల్ , ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు రంగాలలో రాణించాలన్నారు. ప్రిన్సిపల్ అపర్ణ విద్యార్థుల్లో న్యాయపరమైన అవగాహన పెంపొందించాలన్న



దృక్పథంతో ఈ తరహా కార్యక్రమాలను నిర్వహించటం ఎంతో అభినందనీయమన్నారు.



# గురుకులంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



వరంగల్/జూన్ 21(జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో శనివారం ప్రిన్సిపల్ పి. అపర్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులు మమత, స్రవంతి విద్యార్థినులకు వివిధ యోగ ఆసనములు, వాటి వల్ల కలిగే శారీరక ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

